

# క్షురకర్మ

పులికంటి కృష్ణారెడ్డి

"అమ్మగారి నేతలకు అంతూ పొంతూ లేకుండా వుందే? ... అయినా యింత అగాయిత్యమా? ఇదిట్లా కొనసాగాల్సిందేనా?"—

మాసిన గడ్డానికి మందంగా సబ్బుదట్టించి, సానరాతిమీద ఒక్క చుక్క కొబ్బరినూనె వేసి కత్తిని సానబెడుతూ, అపోరకంగా నన్నుచూస్తూ అడిగాడు వెంకటేసు. అడిగాడనడం కంటే అధికారయుతంగా ప్రశ్నించాడనడం సబబు. అప్పటికే అక్కడి పత్రికలకు అంకితమయిన చూపులు ఆతురతగా చూపులు మళ్ళించాయి. కుర్చీలో కూర్చున్న నాకు ఆ మార్పు అద్దంలో ప్రతిబింబిస్తూ కంటబడింది. ఎవరా అమ్మ?...ఏమిటా అఘాయిత్యాలు?'' అన్న సందేహం సందేహంగానే సతమతమవుతూ వుంది. బొమ్మలా కుర్చీలో కూర్చోవడం, శరీరంమీద కప్పిన తెల్లటి బట్ట గొంతుకు ఉరిలా పరిణమించడం, వెంకటేసు చేతుల్లో పదును సంతరించుకొన్నకత్తి కండ్లముందు తళతళ మెరవడం — మాటలు పెగలడం కాస్త కష్టమే అనిపించింది. గడ్డానికి దట్టంగా పట్టించిన సబ్బు నురుగులు కక్కుతూ వుంది. వెంకటేసు ఆవేశం పరవళ్ళు త్రొక్కుతూ వుంది.

"ఏంవయినా బాగుందా ఈ వరస?.... నోరు తెరిస్తే వరసబెట్టి లోపల తోసెయ్యడమేనా రాంవ!!— తెల్లోడి దొరతనంలోకూడా లేదే యింతది మాకు?" సానబెట్టిన కత్తి నా దవడను మునివ్రేళ్ళతో తడిమి చూస్తూ, నిలదీసి అడుగుతున్నాడు వెంకటేసు.

అప్పటికి నాకు అర్థమయింది. వెంకటేసు సతమతమయ్యేది అత్యవసర పరిస్థితిని గూర్చి అని!... అమ్మగారంటే ప్రధానమంత్రిణి అని!!...అత్యవసర పరిస్థితి ప్రకటన ఆమె చేసిన అఘాయిత్యమని! అతని సందేహాలకు సమాధానం చెప్పడమా? వద్దా?— అని నేను సతమతమవుతున్నాను. మాసినగడ్డం మీద వెంకటేసు చేతికత్తి నాజూగ్గా సాగుతూ వుంది. నా మొఖం కొత్త అందాన్ని సంతరించుకొంటూ పొట్టుపొలిచిన ఉల్లగడ్డలా తయారవుతూవుంది. అయితే గెడ్డంమీది మలినాన్ని తీసి గుండెల్లో వేస్తున్నాడా వెంకటేసు?— అని మనస్సు బాధపడుతూవుంది. "సొతంత్రమంటే యిదేనా?... ఈ పొద్దు దాగా పడతాం!.. రేపు బాగపడతాం! అని యిరవై యేండ్లు ఎదురు చూసిందిందుకేనా? బాధలు పడిందిందుకేనా? ఇంక-కోరల్లెందుకు? కళ్లెడుపులెందుకు? అమ్మే యిట్లా చేస్తే యింక మన బోటోళ్ళే అవి చేయగలుగుతాం?" గడ్డంక్రింద అడ్డదిడ్డంగా పెరిగిన వెంట్రుకలను అతి జాగ్రత్తగా తీస్తున్నాడు వెంకటేసు. అంతకంటే జాగ్రత్తగా మాట్లాడుతున్నాడు. గుండెల్లో భావం పెదవులపై చిరునవ్వు రూపాన్ని ఒక్కక్షణం ప్రదర్శించి, అక్కడి వాతావరణాన్ని గమనించి, ప్రదర్శన రక్తి కట్టదన్న భావంతోనేమో నాకు తెలియకనే తెరమరుగు జొచ్చింది.

"మీకంతా నవ్వులాటగావుంది. ఈ పొద్దైతే అత్యవసర పరిస్థితి అంటే 'జై' కొడతారు. ఇరవైయెనిమిదేండ్ల సొతంత్రం తరవాతొచ్చింది. ఇరవై ఎనిమిది నెల్లయినా కొనసాగాల్సిందే! అని గొంతులు చించుకొంటారు. రేపొద్దున ఆమే దీన్ని రద్దుచేసిందంటే 'జై బోలో' అంటారు. ఇరవై ఎనిమిది నెల్లు కొనసాగాల్సింది పొద్దే తీసేసిందే! ఇది తప్పుగదా? ఇదిట్లా కొనసాగాల్సిందే కదా? అని ఎవ్వరయినా నోరు తెరిచి మాట్లాడగలుగుతారా? లేదే! మీరంతా పెద్దోళ్ళు. పెద్దోళ్ళుచేస్తే పేదవాళ్ళు చేసినట్టు! అందుకే నవ్వుతుంటారు! గంభీరంగా మారిపోయాడు



'లంబాడోళ్ళ రాందాసు'లో ఒక దృశ్యం

వెంకటేసు. నా వైఖరి అతనికి నచ్చలేదు. అందుకేనేమో తనపనిలో తాను లీనమయ్యాడు వెంకటేసు.

వారానికి ఒక్కసారి షేవింగు పేరుతో వెంకటేసు చేతికి జుట్టు అందిస్తే ఆ పట్టు విడిపించు కోవడం మహాకష్టం. జుట్టు చేతిలో వుంది గనుక అతడి యిష్టం వచ్చినట్లు తన అభిప్రాయాలు నిక్కచ్చిగా బయట పెడుతూ వుంటాడు. ఇక్కడ వెంకటేసును గురించి రెండుమాటలు చెప్పవలసిన అవసరముంది.

వెంకటేసు కులవృత్తి నమ్ముకొన్నాడు. 'కులవృత్తికి సాటిరాదు గువ్వలచెన్నా!' అని ఎప్పుడో పల్లెకూటంలో వల్లెవేసిన పద్య పంక్తిని అతని జీవితానికి బాసటగా నిలిచింది. కోటికి పడగెత్తి వలెనన్న ఆశలుకావీ. కొంపలు కూల్చి బ్రతకాలన్న జాపత్రయం కానీ అతనిలో లేవు. అయితే కూటికీ, గుడ్డకూ లోటు లేకుండా జరిగి పోవాలన్న ఆశమాత్రముంది. అందుకే ఊరి నడిబొడ్డులో మెయిను రోడ్డు మలుపులో క్షౌరశాలమునిర్వహిస్తున్నాడు. ఎర్రగా, ముద్దుగా, బొద్దుగా వున్న వెంకటేసు తీవి కొలిచినా ఆరడుగులకు మించడు. ఆశలా ఎటు కొలిచినా ఆరడుగులకు మించడు ఆరడుగులనేల అది అందరికీ దేవుడిచ్చిన హక్కు అని అందరి అభిప్రాయం. అయితే ఆ ఆరడుగుల నేలకే అరవై రూపాయల అద్దెచెల్లిస్తున్నాడు వెంకటేసు.

ముక్కూ, మొగమూ లేని మునిసిపాలిటీ గాడిద అయిదు నిముషాలు అటూయిటూగా తెల్లవారుఝామున అయిదు గంటలకు ఓండ్రపెడుతుంది వెంకటేసు పడకమీంచి నిద్ర లేస్తాడు. ఒకోకప్పుడు నాలుగుముంతలపేస్నీళ్లు లేకుంటే రెండుముంతల చన్నీళ్ళు నెత్తిన దొర్లించుకొంటాడు. అడదానికంత తిండీ, కట్టడానికి బట్ట, తినడానికంత తిండి యివి చాలు సామాన్యునికి అన్న భావనను వ్యక్తపరచడాని కన్నట్లు ప్రతీకలుగా మొఖాన మూడు విభూతి రేఖలు ముచ్చట గొలుపుతూ వుంటాయి. మధ్య కందిపప్పంత కుంకుమ బొట్టు ఈ సమస్యల పాలిట ఆశా జ్యోతిగా వెలుగొందుతూ వుంటుంది. అద్దుకాగితాన్ని ఆశ్రయించి, ఒక్క ఫ్రేములో ఇమిడి అద్దం వెనుక దాక్కున్న త్రివిక్రమమూర్తిని ఒక్క ఊదుబత్తితో సంతృప్తి పరచి క్షౌరశాలకు బయలుదేరుతాడు. కరకర పొద్దు పొడుస్తూ వుంటుంది. గోడమీది గడియారం నేనున్నానంటూ ఆరు కొడుతుంది. అప్పటికే అరడజనుమంది కొట్టుముందు క్యూలో నిలబడి వుంటారు. మొలలో దోపుకున్న తాళాల గుత్తిని అందుకొంటాడు వెంకటేసు. తాళం చెవితో తాళాన్ని మూడుసార్లుతట్టుతాడు అటుపై రెండుచేతులు జోడించి మొక్కుతాడు. పొరపాటున కూడా చెంపలు వాయించుకోవడం మరచిపోడు.

పొద్దుపొడిచింది మొదలు పొద్దుగూకే వరదాకా కులవృత్తి చేస్తాడు వెంకటేసు. అక్కడికి చాలా చాల పెద్దవాళ్ళు వస్తారు. చాలా చాల చిన్నవాళ్ళు వస్తారు. అందరినీ కలిపి ఒకే బెంచిమీద కూర్చోబెడతాడు వెంకటేసు. అందరినీ ఒకే తీరుగా ఆదరిస్తాడు. అక్కడ తొందర్లకు తావులేదు. రెకమండేషనకు చోటలేదు ముందు ముందే వెనుక వెనుకే. ఆ పద్ధతి నచ్చకపోతే వచ్చినదారి పట్టవచ్చు. అందులో ఎవరికీ ఏ అభ్యంతరాలు వుండవు.

పండుబారిన ముదుసలి తండ్రి వేళకంత తిండి తెచ్చి పడవేస్తే అక్కడే కూర్చుని అంతనోట్లో వేసుకొంటాడు వెంకటేసు. పని వుంటే చేస్తాడు లేకుంటే తిరిగా కూర్చుని పత్రిక తిరగేస్తాడు. వేదికలమీదకెక్కి ఏదో ఒకటి నోటికి వచ్చింది దంచేవేనాయకమ్మన్యులకంటే ఒక్క ఆకు ఎక్కువే మేశాడు వెంకటేసు. అతడికి దేశమంటే తెలుసు. దేశం కొసం ప్రాణాలర్పించిన త్యాగధనుల గురించి తెలుసు. దేశమెదుర్కొంటున్న సమస్యలు తెలుసు. ముసుగుల్లో కుమిలే మనస్సులూ తెలుసు. అందుకే క్షౌరశాల బుట్టూ పడికిస్తాడు. ఎవరెవరున్నారని గుర్తిస్తాడు. తనకు నచ్చిన నమ్మిక వ్యక్తులుంటే తనపని తాను చేసుకొంటూ తన తపన వెల్లబోసుకొంటాడు.

నేనంటే వల్లమాలిన అభిమానం వెంకటేసుకి నా దుర్యోధన ఏక పాత్రాభినయమంటే ఎగిరి దూకుతాడు. గేయం వింటూ తలూపుతాడు. కథలు చదివి 'బలేగుంది సార్!' అంటాడు ఒకటి రెండు సభల్లో. ఎప్పుడో నా ఉపన్యాసం విన్నాడట. తలచుకొని తలచుకొని మురిసిపోతూ వుంటాడు. అది అంతే! కొంతమందికి ద కొందరికి గురి కుదురుతుంది. దానికి కారణాలుండవచ్చు లేకపోవచ్చు. అలా గురి కుదిరిందంటే గోరంతలయిన ప్రతిభలు కొండంతలుగా భాసిస్తాయి. అలాంటి వ్యక్తి ఒక మహాత్మునిలా దర్శనమిస్తుంటాడు. బహుశా వెంకటేసుకి నామీద అలాంటి గురి కుదిరినట్లుంది. అందుకే నేను వెళ్ళినపుడు చల జాగ్రత్త పడతాడు. తన అభిమానాన్ని గౌరవాన్ని కలిపి కత్తిలోని కెక్కిస్తే అది చెంపల మీద చాల నైపుణ్యాన్ని ప్రదర్శిస్తుంది.

ఆ రోజు— నేను షేవింగుకోసం వెళ్ళిన రోజు. తన అక్కసునంతా కక్కేస్తున్నాడు వెంకటేసు. సాధారణంగా ఆవేశం మనిషిని ఆవరిస్తే ప్రతి అవయవం తదనుగుణంగా వర్తిస్తుంది. కానీ వెంకటేసుని విగ్రహాలీల మనసులోని అక్కసు మాటలలో ఉధృత రూపాన్ని సంతరించుకొన్నా చేతులు మాత్రం తమపని తాము సవ్యంగా నిర్వహిస్తాయి. అదొక కళ. ఆ కళలో నిష్ణాతుడు వెంకటేసు. ఆ కళా నైపుణ్యం చవిచూచిన వారికే తెలుస్తుంది. ఒంటిమీద కప్పిన బట్టను విప్పి విదిలించాడు. నేను మెడను అటు ఇటు త్రిప్పుకొని ఊపిరి పీల్చు కొన్నాను. ఒళ్ళు

బద్ధకంగా విరుచుకొంటూ లేచి నిలబడ్డాను. అద్దంలో చూచుకొన్నాను. అద్దంముందు నిలబడితే అందరి మొగమూ అందంగా కనుపడుతుందేమో!— చిరునవ్వు నవ్వాను. "మాట్లాడితే నోటిము త్తేలు రాలి పోతాయాసార్? ... కుయ్ కయ్ మనకుండా వుండారే!" మూతి పెట్టాడు వెంకటేసు.

నావెనుక క్యూలో నలుగురయిదుగురున్నారు. 'పగటి మాటలు పని చేటు! రాత్రి మాటలు నిద్రపని చేటు!' అన్నారు పెద్దలు. చిరునవ్వే సమాధానంగా బయట పడ్డాను. బయట పడ్డానేగాని ఆలోచనలనుండి బయట పడలేక పోతున్నాను.

నేనొక రచయితను. ఈ అత్యావసర పరిస్థితిలో రచయితగా నాబాధ్యత లేమిటి?—అన్న ప్రశ్న నన్ను వేధిస్తూనే వుంది. నీతి భీతి నీటకలిసిందని కొందరు. ధర్మాధర్మాల విచక్షణ తారుమారయిందని కొందరు, ఇక ఈ దేశ పరిస్థితికి విమోచనమేలేదని అందరూ వాపోతున్నారు. నలుగురు ఒకచోట గుమికూడితే చాలు. ప్రతివ్యక్తి అంతేరినవాడిలా ఆక్రోశిస్తున్నాడు. తన వాక్పటిమ భావనాశక్తి నలుగురికి తెలిసిందికదా!—అని మురిసిపోతున్నారు. దేశకాల పరిస్థితులనుగురించి వాపోవడమే. యితరులనెత్తిన దుమ్మెత్తిపోయడం యిదే దేశసేవగా భావిస్తున్నారు. ఆత్మ పరిశీలనకు కానీ, పరిస్థితుల అవగాహనకుకానీ ప్రయత్నాలు జరగటంలేదు.

దీనికి కారణమేమిటని ఆలోచిస్తే - మనిషిలో నాగరకత — అంటే వేషము భాష పెరిగిన స్థాయికి సంస్కారము, సహృదయత పెరుగలేదు. వేషము భాష వెర్రితలలు వేస్తే నీతి భీతి నైతిక విలువలు తలలు వంచుకొన్నాయి. అసలు నీతికి నిర్వచనమే అర్థ దారుల తొక్కింది.

నేటి మానవునిలో నీతి భీతి లేదు. దైవ చింతనలేదు, పెద్దంతరం, చిన్నంతరం తర్దినాలు పెట్టించుకొన్నాయి. మేధకు గౌరవము లేదు. తాను మెచ్చింది రంభ! మునిగింది గంగ!—అన్నతత్త్వము ప్రబలిపోయింది. వాదనలు పదునెక్కాయి. క్రమశిక్షణ నశించింది. స్వార్థం స్వైర విహారం చేస్తూ వుంది. సమాజం అస్తవ్యస్తంగా తయారయింది. దీనిని అదుపులో పెట్టడానికి అత్యవసర పరిస్థితి అడుగుపెట్టింది. అయితే యిది సామాన్యునికి అర్థం కావడంలేదు. సామాజిక పరంగా వక్రాలా పుచ్చుకొన్న రచయితగా సామాన్యునికి విషయం ఎలా తెలియ చెప్పాలి? అన్న



"ఒకే రక్తం" లో కృష్ణంరాజు

తాపత్రయం తపనగా మారుతూ వుంది వెంకటేసులాంటి వ్యక్తులకు రచయితగా నీ సమాధానమేమిటని మనస్సు నిలదీసి అడుగుతూ వుంది. రచయితగా నీ కర్తవ్యాన్ని నిర్వహించు అని మనస్సు ముందుకు లాగుతూ వుంది. ఆలోచనలో నిలకడలేదు. నిలిచిన చోట కాలు నిలబడలేదు. కాలుగాలిన పిల్లిలా వుంది నా స్థితి.

"సోమీ! సాహిత్యం పుట్టిన నాటినుండి ఎంతమంది రచయితలు, కవులు ఎంతెంత చెప్పారో తెలుసా? చెప్పినదంతా నువ్వు తెలుసుకున్నావా? మరి చెప్పాలని తాపత్రయ పడుతున్నావే? నువ్వు చెప్పేది నీ కోసమా? లేక యితరుల కోసమా? నీ కోసమైతే మరి నువ్వు చెప్పింది చేయగలుగుతున్నావా? ఎందుకీ వల్లమాలిన చెప్పడాలు?... ఉత్తరాలు!

నాలోనే అంతర్యుద్ధం-నాలోనేవాద వివాదాలు. అడుగు ముందుకు వేయలేకపోయాను.

హ హ హ! పిరికివాడా! ముందుకువెళ్ళే ఆత్మశక్తి నీలో లేదు, కీర్తి కండూతి నేటి రచయితలకు ఊపిరి. అందరూ ఒకకొమ్మలో రెమ్మలే కదా? రెమ్మలు పూలు పూస్తాయి. విచ్చి వికసిస్తాయి. రాలి వాడిపోతాయి. మీరూ మీ భావనలూ అంతే!.

లేని ఆవేశం వచ్చింది. లేరెమ్మని మనస్సు ముందుకు నెట్టింది. నాలుగురోజులు ముసలమ్మలా మూల కూర్చుని ఆలోచనలతో సతమతమైన నేను బయటపడ్డాను. ఆలోచనల బరువుతో అడుగుమీద అడుగు పడలేక పడుతూ వుంది.

అందంగా అలంకరింపబడిన ఆర్టీసీ బస్సు

స్తాండు అది. విభిన్నమైన విద్యుత్కాంతులు, వింత సోయగాలను వెదజల్లుతున్నాయి. బస్సు రూట్లను జాతీయం చేసిన సంబరమది. ఆ సంబరమొక బ్రహ్మోత్సవంలాగా భాసిస్తూ వుంటే—ఆ ఉత్సవం కొండమీది దేవుడికా, లేక ఆర్టీసీ బస్సులకా? అర్థంకాని స్థితిలో వుంది. అక్కడి వాతావరణం మనస్సు నాకర్షిస్తే ఆగాను. రెండుమూడు నిముషాలైనా జరిగిందో లేదో!—నాదృష్టి మరలింది. పక్కని మాటలు చెవిని పడుతున్నాయి. శ్రద్ధగా విన్నాను. "ఒరే! నువ్వెన్నయినా చెప్పు. ఈ ఎమర్జన్సీ గిమర్జన్సీ పెద్దోళ్ళకు లేదురా? మొన్నొక పెద్దాయన కానా పెద్దాయనకే! పెద్ద పెద్ద నిలవలే వుంటాయి ఆతగాడింట్లో! ఇది ఎప్పటి పనికట్టుకొని వచ్చినారంట మనుసులు నేరుగా ఢిల్లీనుండి. ఈ పెద్దోళ్ళకు పెద్దాయన ఏం చేశారో తెలుసా? వాళ్ళిట్లా వస్తే యీయనిట్లా గాలిలో ఎగిరిపొయ్యాడు! ఎక్కడికో! ఏమో! అంతే! వచ్చినవాళ్ళు ఏంవయినారో తెల్సా! తిరిగి చూడకుండా వచ్చినదారి పట్టినారు. ఇదీరా ఎమర్జన్సీ!—" ఓ మధ్య తరగతి మనిషి ఆవేదన వెలబోస్తున్నాడు.

"పులగరా పులగరా పోలిగా అంటే ఎద్దు కాలికింద బడుబాటల ఇల్లలన్నాదొక పోలిగాడు. అలావుందిరా వుంది నువ్వు చెప్పేది. ఢిల్లీనుండి వచ్చింది నువ్వు చూచినావా! ఆ పెద్దోళ్ళకు పెద్దాయన వెళ్ళింది నీకుతెలుసా?" ఒక ప్రబుద్ధుడి సందేహం.

"ఒరే! ఇది లోకంరా! కుంపటికిందేని మూసి పెట్టకోం," అతడు సమాధానం చెప్పబోతుంటే అడ్డుదూరి మరొక్కడు అందుకొన్నాడు.

"నువ్వు చెప్పేది మరీ బాగుందే! నడిమిద్ది మనుసులు మాత్రం తక్కువ తింటుంటారా. మొన్నొక పోలీసు యినస్పెక్టరు నడిరేతిరి కాడ ఒక కోమటిశెట్టి యింటిమీద పడినాడంట. శెట్టి బిత్తరపడిలేచి కుయ్యో మొర్రో మన్నాడట. లోపల తో సెయ్యమంటావా? లోపలబెట్టింది బయటికి తెస్తావా? అన్నాడంట సబ్ ఇనస్పెక్టరు. లోపల బెట్టింది బయట పడిందో లేదోకానీ సబ్ ఇన్స్పెక్టరుమాత్రం బయటపడ్డాడు బరువెక్కిన జేబులతో!"


"ఒరే! ఈ సొల్లుకబుర్లు ఎందుకు చెబుతారురా! మీరెన్నయినా చెప్పండి. ఈ దేశానికి అందులో ఈ కాలం మనుష్యులకి అత్యవసర పరిస్థితి అత్యవసరంరా! ఎమర్జన్సీ వెయ్యేండ్లు చల్లగా వర్ధిల్లాలి, ఎందుకంటారా? చూడండి. నేను తొడుక్కున్న చొక్కా చూడండి. కుట్టుకూలితో కలిసి అయిదు రూపాయలు. ఒక్కటంటే ఒకటే అయిదురూపాయలు. ఈ రేటుకు సాదా గుడ్డకూడారాదురా! తెలుసా?" ఓ భావోద్రేకి భావయుక్తంగా తన అభిప్రాయాన్ని వెలిబుచ్చుతున్నాడు.

ఎడతెగని రొద చేసుకొంటూ ఓ బస్సు ఆ వైపు వచ్చింది. గుంపు చెదరిపోయింది. ఎవరి దారిన వారు పడారు. నాదారిన నేను పడ్డాను. మంచికి మసిపూసి మారేడుకాయ చేసేవాళ్ళు వంచనే వూపిరిగా బ్రతకాలని ఉవ్విళ్ళూరే వారూ—కుటుంబాన్ని చెప్పుచేతల్లో పెట్టుకో లేకుండా దేశాన్ని గురించి గొప్పలుపలికే వాళ్ళూ అడ్డువడినట్లువడి తప్పుకొంటున్నారు. అన్నింటినీ సమన్వయ పరచి ఈ అత్యవసర పరిస్థితిని సామాన్యునికి వివరించాలన్న ఆతురత నాలో నానాటికీ హెచ్చిపోతూవుంది.

ఓ రోజు ఉద్ర లేచాను. ఆలోచనల నిద్ర నుండి లేచాను. లేస్తూ ఆవులించాను. ఆవులిస్తుంటే నా చేయి గడ్డం మీద పడింది. అప్ప


ప్రతాప్ హాల్లర్లు

4½ అడుగుల వ్యాసంకల లైమ్ మోర్టార్ మిక్చర్లు




కాస్ట్ ఐరన్, అల్లాయ్ కాస్టింగులు ప్రతాప్ రైస్‌హాల్లర్లు నెం. 2, 4 7 స్పేర్లు, హాల్లర్లు, పోతపోసిన యినుప పుల్లీలు, అన్ని సైజులలోను శాస్త్రీయపద్ధతులలో నాణ్యమైన సామాగ్రిలో ఉత్పత్తి చేయగలరు. స్పెషలిస్టులు, ఇవి మాచే అప్రూవు చేయబడిన డీలర్లు అందరివద్ద లభించును.

ప్రతాప్ ఇండస్ట్రీస్

ఇంజనీర్స్ & కాంట్రాక్టర్స్

షోరూమ్ : ఫోన్ : 74324
బాలకృష్ణ మార్కెట్టు,
బాబురాజేంద్రప్రసాద్ రోడ్డు,
విజయవాడ-1

వర్క్సు & ఆఫీసు :
ఎనికేపాడు
విజయవాడ-5

గ్రామ్సు : "ఫౌండ్రి"

(ఫోన్ : 34-34 రామవరప్పాడు)

టికి తెలిసి వచ్చింది. నాకు తెలియకనే వారం తిరిగి పోయిందని! వారం తిరిగే లోపుగా ప్రియురాలా మదిలో మెదలక పోవచ్చు. తాళి కట్టిన తరుణి తలంపుకు రాకపోవచ్చు. కానీ వెంకటేసు మాత్రం ఎదుట నిలబడి చిరునవ్వు లతో ఆహ్వానిస్తుంటాడు.

అందుకే వెళ్ళాను!

వెంకటేసు తన పనిలో తాను నిమగ్నుడై వున్నాడు. నన్ను చూస్తూనే చిరునవ్వులు ఒలక బోస్తూ చూపులు విసిరాడు. ఆ చూపుల్లో 'ఛాలెంజీ' కనుపిస్తూవుంది. ఆ రోజు సమాధా నం చెప్పకుండా వెళ్ళావు ఈ రోజు నిన్ను వదలనులే, అన్నట్లుందా చూపు. గతుక్కు మనింది మనస్సు. మళ్ళీ చూపులతోనే కూర్చో మని అభ్యర్థించాడు కూర్చున్నాను. నావంతు రావడానికి ముందు ముగ్గురున్నారు. ఈ రోజు వెంకటేసుకి ఏం సమాధానం చెప్పాలి? అన్న ఆలోచన నన్ను వేధిస్తూవుంది. అక్కడ పడి వున్న పాతపత్రికతో మొఖం చాటు చేసు కున్నాను. ఎంతసేపు జరిగిందో తెలియదు.

"రండి సార్!... మిమ్మల్నే!...రండి కూర్చోండి!"— పిలుస్తున్నాడు వెంకటేసు.

పత్రిక అవతల పడేసి లేచి కుర్చీలో కూర్చున్నాను. మాసిన గడ్డానికి మామూలు గానే సోపు దట్టించాడు వెంకటేసు. చకచకా కత్తి మార్చుకొన్నాడు. షేవింగు ప్రారంభిం చాడు. అతని మొగంలో యేదో సంతృప్తి ఆనందము తొణికిసలాడుతూ వున్నాయి. కాని మనిషి నిబ్బరంగా నిండుకుండలా తొణికి బెణక్కుండా తనపని తాను చేసుకు పోతు న్నాడు. నాకు ఆశ్చర్యం వేసింది! ఏదో విధంగా నన్ను మాటలలోనికి దింపేమనిషి మౌనం వహించే సరికి అయినా నేను కూడా బెట్టుగానే కూర్చున్నాను.

నిముషాల్లో తన పని తాను పూర్తిచేశాడు వెంకటేసు. మరో మనిషి కూర్చోబెట్టడానికి ఆయత్తమవుతూవుండే అర్ధరూపాయి చేతికి ఇచ్చాను. పదిహేను పైసలు తిరిగి వాపసు ఇచ్చాడు వెంకటేసు. ఆశ్చర్యంగాఅతనివైపు చూస్తూ నిలబడి పోయాను. నా ఆశ్చర్యాన్ని అతడు అర్థం చేసుకొన్నట్లుంది. తన దృష్టిని గోడమీదికి మరల్చాడు. నాకు తెలియకనే నా దృష్టి అతని దృష్టితో కలిసింది. నా చూపుల్ని నేనే నమ్మలేని స్థితి పాతరేట్లు బోర్డుప్రక్కన



'దానవీరశూర కర్ణ' లో యన్టీఆర్, ప్రభ.

అట్టముక్క వ్రేలాడుతూ వుంది. అందులో కొత్తరేట్లు కొట్టవచ్చినట్లు కనుపిస్తూవున్నాయి ఆ రేట్లప్రకారం నాకు పదిహేను పైసలు వాపస్! 'ఏమిటీమార్పు వెంకటేసూ' అన్న ట్లుగా అతడివైపు చూశాను.

"మూడురూపాయలమ్మే కిలో బియ్యం రెండురూపాయల పదిపైసలు అమ్ముతూంటే షేవింగుకు పదిహేను పైసలు తగ్గించకపోతే ఎట్లాసార్!" ప్రశ్నిస్తున్నాడు వెంకటేసు.

ఆ ప్రశ్నలో నా సందేహాలకు సమాధానం దొరికింది. నా గుండె తేలిక పడింది. రచ యితగా నా బాధ్యత తీరిందికదా! అనుకొ న్నాడు. అనుకొంటూ అద్దంలో మొగం చూచు కొన్నాను. అయితే పొట్టుగీకిన కందగడ్డలా వుంది నా మొగం! వెంకటేసు చేసిన క్షుర కర్మనాకా? సమాజానికా?— చెప్పటమే తన పని అనుకున్న తన రచయితలను తలదన్నా డా వెంకటేసు!— తలపైకెత్తలేక పోయాను. అయితే బయట పడ్డాను— సెహబాష్! వెంక టేసూ అనుకుంటూ!